### వరకట్న పిశాచము

అరది యేడ్చి యిచ్చు ధనమౌ వరకట్న పిశాచ తుల్కమే
దేడు తరాల నైన విఘటించి దహించక మాన దింత కి
పాడు ధనమ్ముతో వరుడు వ్యర్థుడునై శవ జీవితమ్ము నే
కూడును, వాని కూర్మ లుడుగున్, రఘురామ! దయాబ్ధి చంద్రమా! ౩౩

### చెడువద్ధతుశే స్త్రీల అగౌరవమునకు మూలము

మానవతీ లలామలకు మాన్యత లూడ్చెడి దుర్విధానముల్
కానని తీరు తీరు వెటకారపు వేసము బాస లెల్ల యెం
తో నసరాని హీనతలు తోదయి నిల్వగ, స్త్రీత్వ గౌరవం
బే నశియించె చూడ పుడమిన్, రఘురామ! దయాబ్ధి చంద్రమా! ౩౪

రాజులు బూజులైరి; చెడు రంజిలు బూజులె రాజులైరి, యీ
రోజున బత్తమీజు లిల రూఢిగఁ దేజయి యాజు బాజులన్
మోజులు మీర నేక్షనులఁ బొందిక లూడగ దోచి రోమహా
రాజ! కలి ప్రభావ మిదెరా! రఘురామ! దయాబ్ధి చంద్రమా! ౩౫

రోషము హెచ్చ జాతిపయి రూఢిగ సత్కుల వర్ణ వర్గ న
ద్భాషల యందు; దేశమున, ప్రాంతమునన్, పలు పల్లెలందు వి
ద్వేష పిశాచి పూనెనురా! విజ్ఞత లూడ ననైక్యబుద్ధిచే
దూషితులైరి మానవహితుల్, రఘురామ! దయాబ్ధి చంద్రమా! ౩౬

కన్నుల గప్పి స్వార్థపు వికారపు మత్తులు నిండిపోయి యెం
దున్నను తారతమ్యముల త్రోవల గానక తోచి నట్లుగాఁ
పిన్నల పెద్దలన్ గనక వింతగ దోతురు కార్య లెల్ల రా
వన్న శరణ్య! చూడ వెరపౌ, రఘురామ! దయాబ్ధి చంద్రమా! ౩౭

# శ్రీరఘూత్తమస్తుతివైజయన్తి

## విషయసూచిక

1. శ్రీరామచంద్ర స్తోత్రము
2. కృతిసమర్పణము
3. గ్రంథారంభమున ఇష్టదేవతాదిస్తుతి
4. శ్రీవారి క్షేత్ర సందర్శనము
5 క్షేత్రావతరణము
6. శ్రీవారి మేలుకొలుపు
7. విజ్ఞాపనము
8. సంస్తుతి
9. అమ్మతో మనవి
10. రామనామాంకితస్తుతి - మంగళవాక్యము

శ్రీః

శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః

# క్షేత్ర సందర్శనము

శ్రీ జనకాత్మజా మృదు శు
　　చిస్మిత పూర్ణ ముఖాబ్జ భృంగమా!
రాజ నరేంద్ర మౌళి మణి
　　రంజిత పాద సరోజ పీఠమా!
తాజిత కీర్తి వైభవ ప
　　రంపర భాసిత దిగ్విశాలమా!
ఓజయరామ! మీపదము
　　లూనితి నన్ గనుమా! రఘూత్తమా!

కంటిని దారు విస్మయ సుధాస్పద శీతల శీకరాలి ని
ష్కంటక రంగ దుచ్చల విశాల వియ త్పరి జృంభమాణ సో
త్కంట బృహ త్తరంగ పరిఘట్టన కూల చల ద్విలోల శ్రీ
లంటిన మందయాన శుభలక్షణ పేటిని గౌతమీతటిన్; ౧

కంటిని చూడ ముచ్చటగు కల్మిని పెంచెదు క్రొత్త వెల్గుచే
నంటి ప్రజాళి కిచ్చుటకు నర్మిలి నిచ్చెడి భాగ్యలక్ష్మి సొం
పంటి సముద్రమై మిగుల జర్వినదో యన మేల్మి నొప్పి సొ
రంటిన యీ వినూత్న రుచిరంబగు[1] శ్రీమయ రామ వార్ధిధిన్ ౨

---

1. పోచమ పాడ్ మహాదధిన్.

నీ కల సుస్మితంబు నెద నింపితి; నీ పద పద్మ రాగమున్
జేకొని యుంటి నాతలఁపు చెంగట, చెల్వగు నీల నీరద
శ్రీ కరమైన నీ తనువుఁ జేర్చితి మామక మానసంబునన్;
నా కిక నీవె దిక్కనుచు నమ్మితి కావవె! శ్రీ రఘూత్తమా! ౯

సోకగ నీపదంబు; శిల సుందరి యౌటయె వింత; చూడ కై
తాకగ; బెండు వోలె ప్రమదాధిపు విల్లది త్రెళ్ళ వింత యౌ,
నీ కమనీయ నామ మిడ నీరధిఁ గొండలు దేల వింత; త
త్రైక సుఖాఽవనంబులు నదా కడు వింతలెరా! రఘూత్తమా! ౧౦

ఓకరుణానిధీ! శుభ కరోన్నత సద్గుణ రత్న వార్నిధీ!
చేకొను నన్ను; నీ చరణ సేవక దాసుల దాన దాన సే
వా కమనీయ మానసుల భవ్య పదంబుల దాన దాసుడన్;
సోకగ జేయు వీని వయి సొంపగు నీ కృపలన్ రఘూత్తమా! ౧౧

నాక సుఖమ్ము లిమ్మనుచు నర్మిలి వేడగ రాను నిన్ను; నా
నా కఠినంపు నారకము నార్పగ రమ్మని కోరరాను; నా
కై కలుముల్ సుఖంబులును గల్గఁగఁ జేయు మనంగలేదు; కా
నీ కరుణన్ త్వదంఘ్రులను నిమ్మను మంటినిరా! రఘూత్తమా! ౧౨

చక్కని వాడనంచు, సొగసౌ తొలి పల్కుల కందలేని నౌ
రెక్కన వాడ నంచును; విరించి పురారి సురాళి యూహకే
చిక్కని వాడ నంచు; జయ శీలుడ నంచు; జగత్స్వరూపినం
చెక్కడ లేని గర్వమున జేరవు పిల్చిన నన్, రఘూత్తమా! ౧౩

అలసితి యీ యనవ్యాఖలు లార్పట వాక్కటిలాలు సేయగా;
నిలువగ జాల నీ కుటిల నీచుల వంచన లాలసాలలో;
పలు వ్యధ లందు తాకు వడి బల్విడి నృక్క చలించె మానసం
బలము చరిత్ర! ప్రాంజలిడి వచ్చితి నీదరికే; రఘూత్తమా! ౧౪

శ్రీ లలరారు నీచరణ సేవలఁ గూర్చవె! యంతె చాలు; నా
కేల భవాల గోల; వినిగె త్తెను జీవిత మెల్ల; కష్టమౌ
తేలన మందు; దుష్ట విజిగీషుల యార్తుల లోకమందు; నీ
పాలిట బిడ్డవాడను కృపాంబుధి! కావవె! నన్ రమూ ర్తమా! ౨౧

ప్రేలితి పిన్న పెద్దనక పెల్చ నహంకృతి దూర మూన; దో
షాలకు బుట్టి నిల్లయిన షడ్రిపు యూధము నందు జేరి; దు
ర్లీలలఁగన్ను మిన్ను గన లేక నొనర్చితి; నింత నైన నీ
యాలప మొంద లేక వెలియైతిని జేరితి నిన్ రమూ ర్తమా! ౨౨

కాల కరాళ తీవ్రతర కాల భుజంగ మహోగ్ర దంష్ట్రికా
జాల విఘట్టనమ్ముల ననహ్యములై; బహుళ శ్లథంబులై;
కూలుచు నుండె దుర్విషయ కోటి రిరంస ఛలేంద్రియాలు; మో
హాలనమై మనంబు నిను హ త్తదు, కావవె! నన్ రమూ ర్తమా! ౨౩

కాలిచి వేయుచుండుఁదుర గల్గని దేహము నగ్ని కాటిలో
వేళలు లేకయే యుసురు వెళ్లిన దేహము నెల్ల క్రూర దో
షాలకు లొంగు చింత లనిశంబు దహించుచు గాల్చుచుండ నీ
యాలప మొంద దయ్య! హృదయంబు; కృశాత్ముదరా!
రమూ ర్తమా! ౨౪

నాశము లన్ని ద్రెశ్న నిను నార్తిన నే నిట బిల్చి పిల్చి నా
నాలుక శుష్కమయ్యెను మనంబయి యారని తృష్ణ దీ ప్త దు
ర్లాలస తప్తమై యెదద రందులఁ జిక్కి దహించుచుండె; నీ
వేళ లనహ్యమాయె; గనవే! నిలుపోపని నన్; రమూ ర్తమా! ౨౫

మాలిమి గావొ? నామొరలు? మాధవ! నేనిట ద్రోవ దప్పి తో
డేలుల మధ్యతో మృగము డీల్పడి చిక్కిన యట్లు మేటిదో
షాలకు దోయి లొడ్డిన నృశంసుల యూధములందు జిక్కిపో
జాలక దారి తెన్ను గన జాలక పిల్చితిరా! రమూ ర్తమా! ౨౬

20 శ్రీ యిష్టదరాజశతి (నిరోష్ఠ్య పద్య ప్రబంధము) (వరదరాజపుర వరద రాజస్వామి) 1995

21 శ్రీమదార్ష శ్రీ కళాభారతీ వైభవము (బాసర సరస్వతి) 1995

22 శ్రీ రఘురామ స్తుతి వైజయన్తి (అల్యాల - శ్రీ పోచంపాడు రామచంద్ర స్వామివార్లగురించి) 1995

## అముద్రిత గ్రంథములు :

1 శ్రీ సుప్రభాత సుమాంజలిః (సంస్కృతం)

2 శ్రీ వేంకటేశ్వరోదాహరణ కావ్యము - (తారావళి సంస్కృతాంధ్రములు)

3 శ్రీ రామచంద్రోదాహరణ కావ్యము భద్రాది రామచంద్రులు (తారావళి సంస్కృతాంధ్రములు)

4 భక్తి సుధావర్షము - (భక్త తిన్నని చరిత్ర - దృశ్యరూపకము)

5. కవితా విపంచి (ఖండ కావ్యము)

6. సింగి పదాలు (జానపద గేయములు)

7 శ్రీరఘురామ శతక పారిజాతము (రఘుపతి పేట రామచంద్రస్వామి)

8 శ్రీ వీరపాండ్య కట్టబ్రహ్మ నాయక చరిత్ర (ప్రథమ స్వాతంత్ర్య సమరాంధ్రయోధుడు - వీర రసాత్మక పద్య ప్రబంధము)

9. శ్రీ చంద్రమౌళీశ్వర సుప్రభాతమ్ (సంస్కృతము, అల్యాల)

10. శ్రీ ధన్వంతరీ సుప్రభాతమ్ (సంస్కృతము)

11 శ్రీ సాయినాథ సుప్రభాతమ్ (షిర్డి సాయిబాబా)

12. శ్రీ ఆంజనేయశతక ప్రబంధము (తాడుబందు)

13 శ్రీ శ్రీనివాస (వేంకటేశ) ఉదాహరణ కావ్యము (తారావళి-సంస్కృతాంధ్రములు, కళాచతుష్షష్టి)

14. శ్రీ రామచంద్రోదాహరణ కావ్యము (తారావళి- సంస్కృతాంధ్రమున)

15 శ్రీ వరదరాజ సుప్రభాతమ్ (వరదరాజపురము)